జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 02-04-2025 | పేజీలు: 6



# ఉపాధి హామీ పని అవినీతిలో "నాకింత... నీకింత.."



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఉపాధి హామీ పనిలో అవకతవకలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధి పనులకు రాని వాళ్లను, జాబ్ కార్డులు కలిగి ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు

5లో

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి



- కోర్ట్ రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి
- 17 కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి
- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని
- సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఏండి బలరాంతో భేటీ అయిన ఎమ్మెల్యే

3లో




# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం

- పండగ రోజు బిడ్డలని చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రుల కంట నీరు
- జైల్లో ములాఖత్ కన్నా అద్వానంగా ఇక్కడ పరిస్థితి
- నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్
- ప్రిన్సిపాల్ టీచర్లు మాత్రం ఉగాది సంబరాలు బాగానే జరుపుకున్నారు
- మీడియాపై దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్
- ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి
- మా కళ్ళ ముందే మూడున్నరకి భోజనం పెడుతున్నారు
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది

**పాల్వంచ(రూరల్ ),ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది,ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడంతో వారికి ఉగాది పండగ

మిగతా 2లో

# బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**టేకులపల్లి, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**

రేగుల తండా-దాసు తండా బీటీ రోడ్డు విస్తరణ పనులు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఏడాదిన్నర కాలంగా నిర్మాణంలో ఉన్న రేగుల తండా- దాసు తండా బీటీ వేయాలని పలుమార్లు రహదారిపై బైటాయించి ఆందోళన చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్ , సొసైటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, తండా నాయకులు నామా నాయక్, మాంగ్య నాయక్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ,ఉపముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయాలి

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ అమలుచేయలేదు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు




6లో

# భద్రాచలం బార్ అధ్యక్షులుగా కోట దేవదానం ప్రమాణ స్వీకారం...



**భద్రాచలం ,ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :**

భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాస చారి, కోశాధికారి పేరాల నాగరాజు, న్యాయవాది సాధనపల్లి సతీష్ లు అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఎన్నికోబడిన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కోట దేవదానం , వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్ , ప్రధాన కార్యదర్శిగా పూసాల శ్రీనివాస చారి,కోశాధికారి గా పేరాల నాగరాజు , సంయుక్త కార్యదర్శి గా బి శారద మంగళవారం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో ఎన్నికల అధికారి శ్రీమన్నారాయణ ప్రమాణం చేయించగా జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ చేతులు మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ గా బండి రాంప్రసాద్ , గ్రంధాలయపాలకుడు హనుమంతరావు, లేడీస్ రెప్రెజెంటివ్ తరుణి వ్యక్తిగత కారణాల వల్ల హాజరవకపోవడం తో వారి నియామక పత్రాలను జాయింట్ సెక్రటరీ శ్రీనివాస చారికి ఎన్నికల అధికారి శ్రీమన్నారాయణ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యుడిసియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శివ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం మాట్లాడుతూ తనకు అప్పచెప్పిన బాధ్యతలు బాధ్యతాయుతంగా నెరవేర్చడానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలియజేశారు. బార్ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఎన్నికల అధికారిగా శ్రీమన్నారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మాదిరెడ్డి రమణారావు , న్యాయవాదులు మాజీ ప్రభుత్వ న్యాయవాది , పడిసిరి శ్రీనివాస్, న్యాయవాది పామరాజు తిరుమలరావు పలువురు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు , కోర్ట్ సిబ్బంది , కోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం

**మొదటి పేజీ తరువాయి**

చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్న టీచర్లు,అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి, ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన,హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారులకు ఉన్నది,ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు,జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి.

# ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె5, కోయగూడెం ఓసిలలోని ఉద్యోగులకు మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ అజయ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి ఉద్యోగుల దాహార్తిని తీర్చేందుకు నాణ్యమైన మజ్జిగ ప్యాకెట్లను అందజేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల భద్రతకు అత్యధికంగా ప్రాధాన్యతమిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్, యు. బ్రహ్మం, రవి, శ్రీకాంత్, గుర్తింపు సంఘ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, చిక్క శ్రీనివాస్, సామల శ్రీనివాస్, ప్రాతినిధ్య సంఘ నాయకులు భుక్య నాగేశ్వరరావు, రాకురి బాబురావు, బండి రాము, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.






# యథావిధిగా కొనసాగనున్న జెకె 5 ఓసి

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :**

బొగ్గు నిక్షేపాలు లేవని జెకె 5 ఓసిని బంద్ చేసి కార్మికులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం జరగదని, పూసపల్లి ఓసి ప్రారంభమైంతవరకు జెకె 5 ఓసిలో ఉత్పత్తి యథావిధిగా కొనసాగుతుందని ఐఎన్టియుసీ వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జెకె 5 ఓసిలో జరిగిన పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఏరియా మనుగడ కోసం ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర మినిమం వేజ్ కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్యే కోరం కనకయ్యల సహకారంతో పూసపల్లి ఓసి ప్రారంభం అయ్యేవరకు జెకె 5 ఓసిలో ఉత్పత్తి కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థతో మాట్లాడటం జరిగిందన్నారు. ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకంగా మారొద్దనే లక్ష్యంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం ఓసిలోకి వెళ్లి అక్కడ పరిస్థితులను తెలుసుకొని ఇల్లందు నుంచి ఒక్క కార్మికుడిని కూడా బదిలీ కావద్దని అధికారులను కోరినట్లు తెలిపారు. మార్చి 28న ఎమ్మెల్యే ఇల్లెందు ఐఎన్టియుసి బృందాన్ని హైదరాబాద్ తీసుకువెళ్లి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సింగరేణి సీ అండ్ యండిలను కలిసి వినతి పత్రాలను అందజేశామన్నారు. సింగరేణి సీ అండ్ యండి జీఎం సేఫ్టీ, డైరెక్టర్ (పి అండ్ పి) లను ఇల్లందు వెళ్లి జెకె 5 ఓసి పరిస్థితిని తెలుసుకోని పూసపల్లి ఓసి మొదలయ్యేవరకు జెకె 5 ఓసి యధాతధంగా కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకూరి బాబురావు, గోచికొండ సత్యనారాయణ, మహబూబ్, నవీన్, మాధవ్, బొల్లెద్దుల ప్రభాకర్, కొచ్చర్ల ప్రభాకర్, రాజన్న, మెరుగు రమేష్, రామారావు, ఆనంద్, కుమార్ సింగ్, బి. నాగేశ్వరరావు, బండి రాము, మేకల శంకర్ రావు, తోట వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ శిక్షణ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఈత కొలను ఏప్రిల్ మొదటివారంలో ప్రారంభిస్తున్నామని, స్విమ్మింగ్ శిక్షణ కోసం కార్మికుల వద్ద నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి, మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అన్నారు. చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్య పాలవుతున్నారని పేర్కొన్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనుటకు ఉత్సాహవంతులైన ఉద్యోగులు, వారి పిల్లలకు ఈ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల ఉద్యోగస్తులు జియం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో సంప్రదించాలన్నారు.






# కిసాన్ ఖేత్ సమావేశంలో ఖాజా గౌస్

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:**

హైదరాబాద్ గాంధీ భవన్ లో మంగళవారం జరిగిన కిసాన్ ఖేత్ రాష్ట్ర సమావేశంలో కిసాన్ ఖేత్ నేషనల్ కో– ఆర్డినేటర్, ఐఎన్టియుసీ సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటీత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కిసాన్ ఖేత్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి, కిసాన్ ఖేత్ నేషనల్ వైస్ చైర్మన్ అఖిలేష్ శుక్ల లు మాట్లాడుతూ కిసాన్ ఖేత్ ఆధ్వర్యంలో ఆన్లైన్ లో లక్ష రైతుల సభ్యత్వాలు చేయాలని సూచించారు. అదేవిధంగా రైతుల సమస్యలు తీసుకోని వాటిని సైతం సభ్యత్వాలతో పాటుగా పొందుపరచాలని కోరారు. జిల్లాలను బట్టి రైతుల సభ్యత్వాలను నిర్ణయించడం జరిగిందన్నారు. ముందుగా రైతుల సభ్యత్వాలకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. అనంతరం యండి ఖాజా గౌస్ మోహినుద్దీన్ టిపిసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కిసాన్ ఖేత్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్ రెడ్డి, కిసాన్ ఖేత్ నేషనల్ వైస్ చైర్మన్ అఖిలేష్ శుక్లలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# వైభావంగా శ్రీదేవి వసంత నవరాత్రులు

**పాల్వంచ(రూరల్ ), ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో తేది 30.03.2025న ప్రారంభమైన అమ్మవారి వసంత నవరాత్రోత్సవములలో భాగంగా 3వ రోజు వైభవముగా నిర్వహించారు. ఉదయం 5.00 గం ॥లకు నాదనీరాజనం, చక్రార్చన, సూర్యనమస్కారములు, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శ్రీ సూక్త పారాయణ, చండీనవతీ పారాయణము, హెూమములు, మంగళవారం సందర్భంగా అంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం,ఆకుపూజ నిర్వహించారు. మధ్యాహ్నం అమ్మవారికి మహానివేదన, అనంతరం 2.30 గంటల నుండి మల్లెపూలతో "లక్ష కుంకుమా మార్చన, లలితాసహస్రనామహవనము నిర్వహించారు. సాయంత్రం 7.30 గంటలకు నీరాజన మంత్రపుష్పము, ప్రసాదముల వితరణ జరుపతారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు, దేవస్థాన అర్చకులు, ఋత్వికులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రామాలయ అభివృద్ధికి రంగం సిద్ధం





- మాడ వీధుల విస్తరణకు భూమి సేకరణ పూర్తి
- భూ ఇళ్ల నిర్వాసితులకు చెక్కుల పంపిణీ
- నవమి రోజున ముఖ్యమంత్రి చే ప్రారంభం

**భద్రాచలం ,ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :**

భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికు రంగం సిద్ధం చేసారు. శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రానుండడంతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించడానికి అధికారులు సిద్ధం చేసారు . కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు రూ.60 కోట్లలో భూ, ఇళ్ల నిర్వాసితులకు రూ.35 కోట్లను తొలివిడతగా విడుదల చేయగా.. అట్టి నిధులను ఇటీవల నిర్వాసి తులకు నష్టపరిహారం కింద చెక్కులు అందించారు. ఇందులో మొత్తంగా 40 కుటుంబాలకు 5.34,45,86,000 . లో భాగంగా మాడ వీధుల విస్తరణలో ఉన్న తొలి అడ్డంకి తొలగిపోవడంతో ఈనెల 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా సీఎం చేయనున్నారు. కల్యాణ మహెూత్సవానికి ఆహ్వానించడానికి వెళ్లిన రోజునే సీఎం నిధుల విడుదలకు హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా మంగళవారం సుమారు రూ.35 కోట్ల నిధులను తక్షణమే విడుదల చేసి పనుల ప్రారంభానికి సన్నాహాలు చేయాలని ఉన్నతాధికారు లను ఆదేశించారు. దింతో నిర్వాసితు లకు నష్టపరిహారం చెక్కులను అందజేశారు . ఆలయ అభివృద్ధి , మాడవీధుల విస్తరణలో భాగంగా బొమ్మల దుకాణాలు , చిరువ్యాపారులు తొలిగిస్తుండడంతో తమ కుటుంబాలు వీధిన పడ తాయని బాధిత వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఆర్డీఓ దామోదర్రావుకు వినతిపత్రం అందజేశారు. నష్టపరిహారం తమకు సైతం అందజేయాలని వినతిపత్రంలో పేర్కొనడం తో తగిన న్యాయం చేసేలా చూస్తానన్నారు. అంతే కాక ఆలయ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని పేర్కొ న్నారు. శ్రీరామనవమి ఉత్సవాల వరకు వీటిని తొలగించే అవకాశం లేదని, ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం తర్వాత తొలగింపు ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

### నవమి రోజున ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

విస్తరణలో కీలక ఘట్టమైన భూ సేకరణకు లైన్ క్లియర్ కాగా 6న ఆలయ అభివృద్ధి, మాడ వీధుల విస్తరణకు శంకుస్థాపన జరిగే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగా మం త్రులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు. అయితే నవమి రోజున సీఎం అభివృద్ధి మాస్టర్ ప్లాన్, కేటాయించిన నిధు లపై కీలక ప్రకటన చేయాల్సి ఉంది. ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు, ప్లాన్లను ఆలయ అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. కాగా, నిధులు విడుదల చేసిన సీఎంకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి

**కొత్తగూడెం, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :**

సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం సిఏండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాలకు సంబంధించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐఎన్ టీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఏండికి తెలిపారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని చెప్పారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వళ్ళ పూర్తిగా శిథిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచేసు కుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్తోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఏండికి తెలిపామన్నారు.

# సన్న బియ్యం పేదప్రజలకు వరం

## పాండురంగాపురంలో సన్న బియ్యం పంపిణిని ప్రారంభం

పాల్వంచ(రూరల్ ), ఏప్రిల్ 01,ప్రజా జ్యోతి :

పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురంలో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, కొత్వాల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సభ్యులు



యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్ కాంగ్రెస్ నాయకులు స్వర్ణ ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు, సామా వెంకట్ రెడ్డి,మల్లం వెంకన్న, కందుకూరి రాము,పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్,షేక్ షఫి, పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు, బానోత్ సక్రు, గుగులోత్ భద్రి,బానోత్ లీల,జక్కుల యలమంచమ్మా తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులు, భక్తులను ఆకట్టుకునేలా ట్రైబల్ మ్యూజియం ఉండాలి





❐ ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, మార్చి 31(ప్రజాజ్యోతి ):

పర్యాటకులు, భక్తులను ఆకట్టుకునేలా భద్రాచలం ఐటీడీఏలోని ట్రైబల్ మ్యూజియం ఉండాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ట్రైబల్ మ్యూజియం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. శ్రీరామనవమి, పట్టాభిషేకం కార్యక్రమాలకు ప్రముఖులు, పర్యాటకులు సందర్శించే అవకాశం ఉన్నందున మ్యూజియంను సుందరంగా తీర్చిదిద్దేలా ఏర్పాట్లు జరగాలన్నారు. సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలు, చివరిదశలో జరుగుతున్న పనులను పీవో పరిశీలించి పలు సూచనలు చేశారు. మ్యూజియం లోపల పర్యాటకులకు మంచినీటి సౌకర్యంతో పాటు ఆర్వో ప్లాంట్, రిసెప్షన్ కౌంటర్, క్రీడల కోసం బీచ్ వాలీబాల్ తదితర ఏర్పాట్లు పూర్తికావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఏపీవో పవర్ వేణు, డీఎస్ఈవో ప్రభాకర్రావు, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, టీవీ శ్రీనివాస్, ఏఈ రవి, జీసీఈవో శ్రీనివాస్, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో ఈద్ మిలాప్

పాల్వంచ,ఏప్రిల్ 01,ప్రజా జ్యోతి :

పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో ఈద్ మిలాప్ ను ఘనంగా నిర్వహించారు,రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆ సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో మంగళవారం అలయ్-బలయ్ (ఈద్ మిలాప్ ) కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో పాటు స్థానిక ఇతర మతస్తులు పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు, యువకులు నృత్యాలతో ఉత్సాహంగా గడిపారు,అతిథులకు అహ్మద్ తమ ఆతిథ్యం ఇచ్చారు, అనంతరం ఇటీవల కొత్తగూడెం స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్గా బాధ్యతలు స్వీకరించిన మెండు రాజమల్లును ఎస్.జె.కె. అహ్మద్ సంఘం సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా రాజమల్లు మాట్లాడుతూ గత 32 ఏళ్లుగా అహ్మద్ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు,మానవత్వం,మత సామరస్యం, సోదరభావాన్ని పెంచేలా కుల, మతాల కతీతంగా అందరూ ఒకచోట కలిసేలా ఈద్ మిలాప్ ను ఏర్పాటు చేసిన అహ్మద్ సేవలు ప్రశంసనీయం అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, స్థానికులు సయ్యద్ అక్బర్,సయ్యద్ నుమాన్,జి.వేలాద్రి, కొప్పుల సీతారాములు,రౌతు చిమ్మి నాయుడు, జిల్లేపల్లి స్టాలిన్, సాయిరాం,లాల్ సింగ్, దుర్గాప్రసాద్ ,రాకేష్, ప్రసాద్, భాస్కర్, రామినాయుడు, సంతోష్, అభిషేక్, రమణమ్మ,లీల, అన్నపూర్ణ,సక్కు బాయ్,విజయ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుందాం

❐ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు




భద్రాచలం టౌన్, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి :

దళిత సంక్షేమ సంఘం, తెలంగాణ మాదిగ దండోరా ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మహనీయులు స్వతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాల కార్యక్రమ కరపత్రం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ మహనీయులు ముగ్గురు ఏప్రిల్ మాసంలో జన్మించటం అణగారిని కులాల అదృష్టంగా భావిస్తున్నాం అని, ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను భద్రాచలం పట్టణంలో ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు సీనియర్ దళిత నాయకులు అరికెళ్ల తిరుపతిరావు, ఇస్సంపల్లి ముత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, కొండశెట్టి కృష్ణమూర్తి, మామిడి పుల్లారావు, చింతాడి చిట్టిబాబు, చేగొండి శ్రీనివాసరావు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయాలి

❐ బిఆర్ఎస్ పార్టీ బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి..

బూర్గంపహాడ్ ఏప్రిల్1 , ప్రజా జ్యోతి :



భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిలుపు మేరకు బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాల నిమిత్తం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వంద రోజులలో ఆరు గ్యారంటీలకు సంబందించి పదమూడు అంశాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి పదహారు నెలలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది.ఆనాడు ఆరు గ్యారంటీలను వంద రోజులలో అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంతకాలతో కూడిన గ్యారెంటీ కార్డులను ప్రజలకు ఎరగా వేసి ఓట్లను నమ్మబలికారు.కాగా హామీలు అమలు చేయకపోవడమే కాకుండా రైతులు,సామాన్య ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీలను వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేసినందుకు గానూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని బూర్గంపహాడ్ మండల ఎస్సై రాజేష్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ నాయకులు, గోపిరెడ్డి రమణ రెడ్డి, సానికొమ్ము శంకర్ రెడ్డి, సాధిక్ పాషా, బొల్లు సాంబ శివరావు, కొనకంచి శ్రీను, వళదాసు సాలయ్య,కె వి రమణ,కర్రి నాగేశ్వరావు,రంజిత్, బానోతు శ్రీను, బెజ్జంకి కనక చారి, సీతారామ్ నాయక్,చెక్క నర్సింహా రావు కోట జయ రాజు, తగిరస దుర్గ, భూక్యా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొరంపల్లి బంజర్ సంత వేలంపాట



**బూర్గంపహాడ్,ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి)**

మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నాడు ఉదయం 11 గంటలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి వారాంతపు పశువుల సంత, కూరగాయల సంత, బందెలదొడ్డికి సంబందించి వేలంపాట పంచాయతీ ప్రత్యేక అధికారి శంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి భవానీ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సంత వేలంపాటకు పాటదారులు సకాలంలో హాజరుకావాలని ఆమె కోరారు.

## సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 1 ( ప్రజా జ్యోతి ):**

భద్రాచలం మండలంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లంవెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని పౌరసరఫరాల శాఖ ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని అయన అన్నారు. ప్రజలకు మంచి ఆహారం ఇవ్వాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భావిస్తుందని అందులో భాగంగానే సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు.కొత్త రేషన్ కార్డు పంపిణికి ప్రభుత్వం కసరాత్తు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతుందని, ఈ 5 సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు కాలానుగుణంగా చేపడుతూ అమలు చేసుకుంటూ పోతామని అయన తెలియజేశారు.

# ముస్లింలు రాజీవ్ యువ వికాసం ను సద్వినియోగం చేసుకోవాలి

**ముస్లింలకు 840కోట్లు కేటాయింపు ఈ నేల 14 వరకు గడువు పొడిగింపు**

**జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషాముస్లింలకు 840కోట్లు కేటాయింపు**

**ఈ నేల 14 వరకు గడువు పొడిగింపు జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 1, ప్రజా జ్యోతి :**

నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలోని ముస్లిం మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. మంగళవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ.... ప్రభుత్వం నిరుద్యోగ యువతను ఆర్థికంగా తోడ్పాటు కల్పించాలనే ఉద్దేశంతో అన్ని వర్గాల వారికి 6 వేల కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని అందులో భాగంగా ముస్లిం మైనారిటీలకు 840 కోట్లు కేటాయించారన్నారు ,ఈ పథకంలో 50 వేల నుండి 4 లక్షల వరకు రుణాలు పొందే విధంగా 92 యూనిట్లను పలు విభాగాల్లో అవకాశం కల్పించడం జరుగుతుందని, దరఖాస్తు చేసుకునే యూనిట్ ని బట్టి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు , 21 నుండి 55 సంవత్సరాల లోపు గల ముస్లిం మైనారిటీలు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ పుస్తకం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, రేషన్ కార్డు, రేషన్ కార్డు లేని పక్షంలో ఆదాయ ధ్రువీకరణ పత్రం తో %ట+హాదీ-వీమీ% అనే వెబ్ సైట్ నందు ఆన్లైన్ చేసుకోవాలి అని



సూచించారు. మహిళకు 25% అవకాశంతో పాటు వితంతువులకు ఒంటరి మహిళలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు ,ఆన్లైన్ చేసిన దరఖాస్తు ఫారాలను పట్టణ ప్రాంతాల వారు మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల వారు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ చేసుకొనే గడువు తేదీ ఈ నెల 5 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు పొడిగించడం జరిగింది అని తెలిపారు , ఈ అవకాశాన్ని జిల్లాలోని ముస్లిం మైనారిటీ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్లైన్ చేసుకొనే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8520860785 నెంబర్లు సంప్రదించాలని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులు మాజిద్ ఖురేషి, కలీం, గౌస్ పాషా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని అవినీతిలో 'నాకింత... నీకింత.'

**మొదటి పేజీ తరువాయి**

వెళ్లిన వారిని, కొందరు మేట్లు ఆధారంగా చేసుకొని అక్రమాలకు తెర లేపుతున్నారు. కూలీలతో కలిసి సమన్వయం చేసుకుని సగం సగం అని ఒప్పందం కుదుర్చుకొని యథేచ్ఛగా ప్రభుత్వ నిధులను స్వాహా చేస్తున్నారు. వీరి మధ్య ఎప్పుడైనా మనస్పర్థలు తలెత్తినప్పుడు మాత్రమే అక్రమాలు బహిర్గతం అవుతుంటాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం ప్రేవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం అబాసు పాలు అవుతున్నట్లు బూర్గంపహాడ్ మండల పరిధిలో తేటతెల్లమవుతుంది.ఉపాధి హామీ పనుల్లో విచ్చలవిడిగా నిధుల స్వాహా జరుగుతున్న క్రమంలో కేంద్రం కొన్నేళ్లుగా నూతన ప్రాతిపాదికన నేరుగా కూలీల ఎకౌంట్లలో డబ్బులు జమ అవుతున్న విషయం విధితమే, అయినప్పటికీ కుక్క తోక వంకర మాదిరిగా కొందరి తీరు మాత్రం మారడం లేదు, కూలీలతో సమన్వయం చేసుకొని, పెద్దఎత్తున నిధులు మింగేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రెండు మూడేళ్లుగా భద్రాద్రి జిల్లాతో పాటు పలు జిల్లాల్లో జరిగిన ఉపాధి పనులపై వచ్చిన ఫిర్యాదులను అధికారులు విచారిస్తున్న క్రమంలో విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి. గత ఏడాది భద్రాద్రి జిల్లాలో పలువురు అధికారులకు షోకాజ్ నోటీసులు అందిన విషయం విధితమే.

**ఆన్ లైన్ పద్ధతి వచ్చినా ఆగని అవినీతి.**

కూలీలకు వేతనాల చెల్లింపుల్లో అవకతవకలను నిరోధించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తున్నా కొందరి అక్రమాలు ఆగడం లేదు. ఈ ఉపాధి పథకం ప్రారంభమయ్యాక చాలా ఏళ్లపాటు తపాలా కార్యాలయాల్లో కూలీల వేలిముద్రలు తీసుకుని డబ్బులు చెల్లించారు. ఇందులో అవకతవకలు జరగడంతో 2017లో జాతీయ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్మెంట్ సిస్టం తీసుకొచ్చారు.అప్పటి నుంచి వేతనాలు కూలీల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమవుతున్నాయి. దీంతో కొందరు సంపాదకులు అక్ర'మార్గాలు' ఎన్నుకున్నారు. పనులకు రానివారితో 'నాకింత... నీకింత' తరహాలో ఒప్పందం చేసుకుని సొమ్ము చేసుకుంటున్నట్టు గ్రామాల్లో చర్చ. మస్టర్ల ప్రకారం కూలీల బ్యాంకు ఖాతాలకు జమవుతున్న వేతనాలను పంచుకుంటున్నారు ఒప్పందం ప్రకారం సగం, సగం పంచుకుంటూ కేంద్ర ప్రభుత్వ నిధులను చిల్లెస్తున్నారు. ఇకనైనా అధికారులు సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు తెరవేయాలని మ ండల ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఇల్లందు, ఏప్రిల్ 1, ప్రజాజ్యోతి:**

పట్టణంలోని స్థానిక జగదాంబ సెంటర్ లో గల శ్రీ ఆదిత్య సాయి ఎంటర్ ప్రైజర్స్ షాపు వద్ద ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్య, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవికిరణ్, యువజన సంఘం అధ్యక్షుడు అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, ఉపేందర్ నాథ్, నరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయెుద్దు

## శ్రీరామనవమి ఏర్పాట్లను పరిశీలించిన ఎండోమెంట్ కమీషనర్ శ్రీధర్

## కల్యాణం వీక్షించే భక్తుల కోసం ఫాగ్ మీస్ట్ ఏర్పాటు : కలెక్టర్





**భద్రాచలం, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి ):**

భద్రాచలంలో ఏప్రిల్ 6న జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం తిలకించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనీయెుద్దని రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ శ్రీధర్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన శ్రీరామనవమి కల్యాణ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. మిథిలా స్టేడియంలో శ్రీరామనవమి ఏర్పాట్లతో పాటు పరిసర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించారు. కల్యాణం కోసం భక్తులకు ఏర్పాటు చేసిన సెక్టార్లలో వారికి అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. మిథిలా స్టేడియంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలువపందిళ్లు, వీఐపీ, వీవీఐపీ సెక్టార్లను పరిశీలించి భక్తులకు అందాల్సిన ప్రసాదాలు, తలంబ్రాలు తదితర వాటిపై అధికారులతో మాట్లాడారు. శ్రీరామనవమి, పట్టాభిషేకానికి సమయం మూడు రోజులే ఉండటంతో అధికారులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు సమర్ధవంతంగా పనిచేసి భక్తులకు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మహెూత్సవాలను విజయవంతం చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. ఆయన వెంట ఐటీడీఏ పీవో రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్డీవో దామోదరరావు, ఆలయ ఉద్యోగులు, అర్చకులు ఉన్నారు.

### కల్యాణం వీక్షించే భక్తుల కోసం ఫాగ్ మీస్ట్ ఏర్పాటు :కలెక్టర్

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఈ ఏడాది జరిగే శ్రీరామనవమి, పట్టాభిషేకం వేడుకకు హాజరయ్యే భక్తులు, పర్యాటకుల కోసం తొలిసారిగా ఫాగ్ మీస్ట్ (మంచు తుంపర్లు) ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన ఈవో రమాదేవి, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తో కలిసి కల్యాణ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వేసవికావడంతో కల్యాణం వీక్షించేందుకు పెద్దసంఖ్యలో భక్తులు రానుండటంతో వారికి ఎండ తగలకుండా ఉండేలా తొలిసారిగా ఫాగ్ మిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల ఎండవేడిమి తగలదని, మంచుతుంపర్లు పడుతుండటంతో భక్తులు ఎంతో ప్రశాంతంగా కల్యాణం వీక్షిస్తారన్నారు. అధికారులు తమకు కేటాయించిన సెక్టార్లలో వారు విధులు నిర్వహించి వీఐపీలు, వీవీఐపీలు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్డీవో దామోదరరావు, తహాశీల్దార్ శ్రీనివాస్, పంచాయతీ ఈవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.







# గిరిజన ఆచార సాంప్రదాయాలు ప్రపంచానికి చాటిచెప్పేందుకే గిరిజన మ్యూజియం ఏర్పాటు

**-కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**భద్రాచలం, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి ):**

ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రపంచానికి చాటిచెప్పేందుకే భద్రాచలంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు జరిగిందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ లతో కలిసి ఆయన మ్యూజియం ఏర్పాట్లను పరిశీలించారు. గిరిజనుల ఆచార, వ్యవహారాలు, సంప్రదాయాలకు సంబంధించిన కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాతలకాలంనాటి పాతతరం గిరిజనుల ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, అడవులను నమ్ముకుని జీవించిన విధానాలను నేటి గిరిజన యువత అవగాహన కల్పించుకుని ఆచరించేలా మ్యూజియంలో పొందుపర్చిన ప్రతి కళాఖండం చూపరులను ఆకట్టుకునేలా ఉన్నాయన్నారు. సీతారాముల కల్యాణం వీక్షించేందుకు వచ్చే భక్తులు, పర్యాటకులు గిరిజన మ్యూజియంను సందర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ట్రైబలమ్యూజియం టూరిజం స్పాట్గా మారిందని, సర్వాంగసుందరంగా తీర్చిదిద్దడం జరిగిందని, ఈ మ్యూజియంలో కళాఖండాలు, పెయింటింగ్ చిత్రాలతో పాటు గిరిజన వంటకాలను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ దేవిప్రాజు, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తహాశీల్దార్ శ్రీనివాస్, ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ,ఉపముఖ్యమంత్రి పై కేసు నమోదు చేయాలి

**భద్రాచలం, ఏప్రిల్ 18**

తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పీసీసీ అధ్యక్షునిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సీఎల్పీ లీడర్ గా ఉన్న ప్రస్తుత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు ఆరు గ్యారెంటీలు అమలుచేస్తామని కార్డులపై సంతకాలు పెట్టి ప్రజలకు వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా అమలుచేయకుండా ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రిలపై కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ పోలీసుస్టేషన్లో నాయకులు ఫిర్యాదు చేశారు. ప్రజలను మోసం చేసిన వీరిని వదిలే ప్రసక్తిలేదని, ప్రజలకు వీరు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ , కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, సీనియర్ నాయకులు కొల్లం జయప్రేమ్ కుమార్ , ఏడుకొండలు, కాపుల సూరిబాబు, తాండ్ర ప్రసాద్, కీసరి యువరాజు, శివ, ఇమంది నాగేశ్వరరావు, రవికిరణ్, కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, ఏలూరు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## పందెపు రాయుళ్ల 14 మంది అరెస్టు:

**టేకులపల్లి,ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**

టేకులపల్లి మండల కేంద్రం సమీపాన వ్యవసాయ భూముల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో రూపాయి కాయిన్ తో చిత్తు బొత్తు ఆటలో బెట్టింగులు పెడుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు పందెపు రాయుళ్ల 14 మంది అరెస్ట్ చేసినట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. టేకులపల్లి మండల గ్రామపంచాయతీ పరిధి ఇల్లెందు కొత్తగూడెం ప్రధాన రహదారికి సమీపాన వ్యవసాయ పంట పొలాల మధ్యలో ఖాళీగున్న ప్రాంతంలో చిత్తు బొత్తు రూపాయి ద్వారా పంద్యాలు నిర్వహిస్తున్న స్థావరంపై టాక్స్ ఫోర్స్, టేకులపల్లి పోలీసుల ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడి నిర్వహించారు. మంగళవారం సాయంత్రం టేకులపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయతీ పరిధి సమ్మక్క గద్దల ఎదురుగా ఉన్న వ్యవసాయ భూముల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బెట్టింగులు జరుగుతున్నాయని సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు టాక్స్ ఫోర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన దాడిలో 14 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 60000 రూపాయల నగదు, 9 మోటార్ సైకిల్, ఒక కారును అదుపులోకి తీసుకున్నారు. ఈ పందెంలో టేకులపల్లి మండలానికి చెందిన 9 మంది యువకులు, జూలూరుపాడు మండలానికి చెందిన ఐదుగురు మొత్తం 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు..

## సీఎం,డిప్యూటీ సీఎంపై ఫిర్యాదు:

**టేకులపల్లి, ఏప్రిల్ 01, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం లు అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టేకులపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు. మంగళవారం టేకులపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు టేకులపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కులపై టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ పోగుల సురేష్ కు ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, నాయకులుభానోత్ కిషన్ నాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, శివ కృష్ణ, మాలోతు ఫుల్ సింగ్ నాయక్, రేణుక , చీమలసత్యనారాయణ ,బాలాజీ నాయక్ ,శ్యాము మూడు బాలు, లాకావత్ వంశీ సురేష్, బానోతు నరేష్, బానోత్ వీరన్న మాలోత్ బాలు ,లచ్చు నాయక్ ముచ్చ జయరాజ్, భీమ్ జి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్ట్ తో ఉద్యమాని ఆపలేరు




**- వామ పక్ష విద్యార్థి సంఘాలు**

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి):**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను వేలం వేయటాన్ని నిరసిస్తూ హైదరాబాద్ వెళ్లటానికి బయలుదేరిన, యస్ ఫ్ ఐ, పిడిఎస్ు, సీపీఎం నాయకులను ఆది వారం అర్ధరాత్రి అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని యస్ ఫ్ ఐ, పి డి యస్ యు నాయకులు భూపేందర్, శివ ప్రశాంత్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేటువంటి విలువైన హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వేలం పెట్టడం అంటే తెలంగాణ విద్యార్థి లోకానికి తీవ్ర నష్టం అని వారు పేర్కొన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు జరిపే నిరసనకు సీపీఎం, ఎస్ఎఫ్ఐ, పి డి యస్ యు మద్దతు ప్రకటించింది. ఈ మద్దతుకు బయలుదేరిన సీపీఎం ఎస్ఎఫ్ఐ,, పి డి యస్ యు కార్యకర్తలను భూపేందర్, శివ ప్రశాంత్, రవీందర్, చరణ్ లను ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్టులు చేసినంత మాత్రాన ఉద్యమాలను ఆపలేరని ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపి విద్యారంగాన్ని రక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూములను కాపాడటం కోసం తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించాలని ఈ మేరకు వారు కోరారు.

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి
- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి గారికి రుణపడి ఉంటాం
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

**ఖమ్మం** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఆర్వోలు వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు తహశీల్దార్లు ఆర్డీఓలు జేసీలు కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో జీఓ నం.317 తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు. గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి గారి సారధ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు.